## కాలక్షేపానికి కథ

### "లవ్ బర్డ్స్"

సురేష్ సరోజని అతి గాఢంగా ఆర్నెల్లనుంచి ప్రేమిస్తు న్నాడు. కానీ సరోజకు సురేష్ మీద కొంచమైనా ప్రేమ పుట్టలేదు. సురేష్ మాత్రం సరోజ ప్రేమ కోసం పడరాని పాట్లు పడుతున్నాడు.

ఒక రోజు మంచి ఎండలో సరోజ ఎక్కడనుంచో నడిచివస్తోంది. ఆ దారిలోనే వస్తున్న సురేష్‌కి హఠాత్తుగా సరోజని చూడగానే చెప్పలేనంత ఆనందం కల్గింది. అటుయిటూ చూసి " ఐ లవ్ యూ" అంటూ సరోజ వెంట పడ్డాడు. మండిపోతున్న ఎండలో చాలా దూరం నుంచి నడిచి వస్తున్న సరోజకు సురేష్ మీద భలే కోపం వచ్చింది.

ఆ కోపంలో సరోజ తన కాలి చెప్పులు తీసి సురేష్ మీదకు గిరాటు వేసింది. సురేష్ ఆ చెప్పులు తనను ముద్దు పెట్టుకున్నా, తన ప్రేయసి చేసిన "చెప్పు



పూజ"కు మరింత ఆనందం కల్గి ఆ చెప్పులను కాస్తా రోడ్డుప్రక్కన పడవేసి నిల్చున్నాడు.

చెప్పులు లేకుండా నిలబడటంతో సరోజకు కాళ్ళు చుర్రుమనడం ప్రారంభించాయి. తన చెప్పులకోసం చూస్తుంటే కనుచూపుమేరలో ఎక్కడా కనబడలేదు. రోమియో మాత్రం కనిపిస్తూనే వున్నాడు.

సురేష్ ప్రక్కన పడవేసిన చెప్పులుకాస్తా ఓ ముష్టివాడు అప్పుడే తీసుకుని వెళ్ళిపోయాడు.

బస్సు వచ్చేదాకా ఏ చెట్టునీడనైనా నిలబడదామన్న సరోజకు దరిదాపుల్లో అలాంటి ప్రదేశం కూడ కనబడలేదు. కాళ్ళు కాలుతున్న బాధ భరింపలేని సరోజ, గత్యంతరం లేక ఆనందంగా నిలబడి తనవంకే చూస్తున్న సురేష్‌ని ఓరగా చూసింది.

వెంటనే సురేష్ సరోజకు దగ్గరగా రావడం ప్రారంభించాడు. ఇద్దరూ చాలా దగ్గరగా వున్నారు. సరోజ సురేష్ దగ్గరగా వచ్చి "హెల్ప్ ప్లీజ్!" అంది. అంతే! అమాంతంగా సరోజని రెండు చేతులతో ఎత్తుకొని నడవడం మొదలెట్టాడు సురేష్. ఇంత ఎండలో తన కాళ్ళు కాలకుండా మోసుకొని వెళుతున్న సురేష్ మీద సరోజకి కూడా ప్రేమ పుట్టింది. ఆ ప్రేమ త్వరలోనే పెళ్ళికి దారితీసింది. సూర్యుడిదయవల్ల తనకిలాంటి అందాలరాశి భార్యగా లభించినందుకు సురేష్ మనస్సులోనే సూర్యుడికి, ఎండాకాలానికి ధన్యవాదాలు తెలియజేసుకున్నాడు.

-మాదు మురళి




